నవభూమి
www.navabhoomi.in
5 విజయవాడ
బుధవారం
19 , జులై, 2025

# పీవీకేకే ఐటీలో ముగిసిన ఏడు రోజుల వర్క్ షాప్

**అనంతపురం ఆగస్టు 18 నవభూమి:** పి.వి.కె.కె. ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సెన్సార్ ఇంటిగ్రేషన్ అండ్ అప్లికేషన్స్ – బ్రిడ్జింగ్ ది ఫిజికల్ అండ్ డిజిటల్ వరల్డ్లి" అనే అంశంపై బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు వారం రోజులపాటు ఈనెల 12 నుంచి 18 దాకా ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ ద్వారా వర్క్ షాప్ నిర్వహించారు. దీని ద్వారా విద్యార్థులు సెన్సార్లను హార్డ్వేర్ ప్లాట్ఫాంలతో అనుసంధానం చేయడం, డేటా ప్రాసెసింగ్ చేయడం, స్మార్ట్ అప్లికేషన్ల రూపకల్పనలో అనుభవాన్ని పొందారు. ఈ వర్క్షాప్లో విద్యార్థులకు టెంపరేచర్, హ్యూమిడిటీ, మోషన్, ప్రాక్సిమిటీ వంటి విభిన్న రకాల సెన్సార్ల పరిచయం కల్పించడమే కాకుండా, ఆర్డినో ఇఎస్పి 32 వంటి మైక్రోకంట్రోలర్స్తో వాటిని ఎలా ఇంటర్ఫేస్ చేయాలో ప్రాక్టికల్గా నేర్పించారు. అదేవిధంగా డేటా అక్విజిషన్, ప్రాసెసింగ్ అండ్ విజువలైజేషన్, ఐఓటి ఆధారిత అప్లికేషన్లు, క్లౌడ్ ఇంటిగ్రేషన్ వంటి అంశాలను కూడా విద్యార్థులు ఆచరణాత్మకంగా అనుభవించారు. సిద్ధాంతము మరియు ప్రాక్టికల్ను మిళితం చేస్తూ విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచన, వినూత్న ఆవిష్కరణలు మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. కళాశాల చైర్మన్ డా. పల్లె కృష్ణ కిషోర్ మాట్లాడుతూ "విద్యార్థులు జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను ప్రదర్శించేందుకు ఈ తరహా వర్క్షాప్లు దోహదపడతాయని తెలిపారు" ఈ కార్యక్రమంలో యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా.దీప్తి జోర్డాన, ఏవో డాక్టర్ మనోహర్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. సుదర్శన్ మరియు అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.



# ఘనంగా సర్వార్ పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు



**దెందులూరు ఆగస్టు 18 నవభూమి :** బీసీలతో పాటు గౌడ్ కులస్తుల అభివృద్ధి సంక్షేమం కోసం పోరాటం చేసిన శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిని పురస్కరించుకుని గౌడ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. పెదవేగి మండలం కూచింపూడి సమీపంలోని న్యాయంపల్లిలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం దగ్గర జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తొంట త్రిమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకల్లో గౌడ సంఘం నాయకులు బొల్లా హనుమంతరావు, బొల్లా వెంకటేశ్వరావు, బాలిన సాయిబాబా, బొల్లా నాని, పామర్తి రాంబాబు,బొల్లా అంజిబాబు, శివ శంకర్, పరస నాగు, వీర్రాజు, బొల్లా లక్ష్మీనారాయణ, గౌడ సంఘ పాల్గొనడంజరిగింది. ఈ సందర్భంగా సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి తొంట త్రిమూర్తి గౌడ్ నివాళులర్పించారు.

# అత్యంత వైభవంగా విజయరాయి సొసైటీ బ్యాంకు అధ్యక్షుడు బొప్పన సుధాకర్ ప్రమాణ స్వీకారోత్సవం

**జిల్లాలో ఉత్తమ సొసైటీ బ్యాంకుగా విజయరాయి సొసైటీని నిలిపేందుకు చిత్తశుద్ధి కృషి చేస్తా**

**సొసైటీ బ్యాంక్ అధ్యక్షుడు బొప్పన సుధాకర్**




**దెందులూరు ఆగస్టు 18 నవభూమి :** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని విజయరాయి సొసైటీ సహకార సంఘం బ్యాంకు ను ఉత్తమ బ్యాంకుగా తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బాపిరాజు గూడెం గ్రామానికి చెందిన రెండోసారి బ్యాంకు అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నూతన విజయరాయి సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు బొప్పన సుధాకర్ అన్నారు. సోమవారం పెదవేగి మండలం విజయరాయి సహకార సొసైటీ బ్యాంక్ ఆవరణలో డైరెక్టర్లు అంబటి సూర్యారావు, మానికొండ రాంబాబు లతో పర్సనల్ ఇంచార్జ్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా విజయరాయి సొసైటీ బ్యాంక్ అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న బొప్పన సుధాకర్ కు విజయరాయి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెదర్ల రాంబాబు, రాట్నాలమ్మతల్లి దేవస్థానం చైర్మన్ మన్నె శ్రీనివాస్, టిడిపి సీనియర్ నాయకులు మంచినేని శ్రీనివాస్ లక్ష్మీపురం సర్పంచ్ మేక కనకరాజు, పామర్తి నాగభూషణం పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు బొప్పన సుధాకర్ కు బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు

# లింగ పాలెంలో ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి

**పాల్గొన్న గౌడ్ సంఘం స్టేట్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ చలమోలు అశోక్ గౌడ్**

**దెందులూరు ఆగస్టు 18 నవభూమి :** ఆధిపత్య అగ్రకుల పాలకులను అణగదొక్కడం తో పాటు కుల మత జాతి వర్గ విభేదాలు లేని సమాజం కోసం గొప్ప సామాజిక బహుజన రాజ్యస్థాపకులుగా పనిచేసిన సర్దార్ సార్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు ఆలోచన అనుగుణంగా బీసీలు గౌడ కులస్తులు ముందుకు వెళ్లాలని గౌడ సంఘం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ చలమోలు అశోక్ గౌడ్ అన్నారు. సోమవారం సార్వాయి సర్దార్ పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా లింగపాలెం మండలం లింగపాలెం గ్రామంలో నాలుగు కూడలి సెంట్రల్ వద్ద ఉన్న సార్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి స్థానిక గౌడ్ సంఘం నాయకులతో కలిసి చలమోలు అశోక్ గౌడ్ పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం నాయకులు జిజ్జురి శివయ్య, తాళం సోంబాబు, కాసగాని బ్రదర్స్, బాబ్జి, పలువురు గౌడ కులస్తులు పాల్గొన్నారు



# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

◆ అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు ◆ జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



**పుట్టపర్తి,ఆగస్టు,18 నవభూమి:**తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారుల సమస్యలను.. అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపుహాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తో పాటు ఇంచార్జి డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ.... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..(1)నల్ల చెరువు మండలం ఇందుకూరుపల్లి గ్రామానికి చెందినవది. సురేష్ తన ఆధార్ కార్డ్ నెం. ఆన్లైన్ లో చూస్తే కులము తప్పుగా ఎస్సి అనిచూపుతున్నదని తన కులము బిసి ఏ మార్పుకు చర్యలు తీసుకోవాలని కోరియున్నారు.(2)సి కె. పల్లి మండలం న్యామద్దెల గ్రామానికి చెందిన వి. రామంజనయ్య తన గ్రామానికి చెందిన భార్గవకృష్ణ తనను భయభ్రాంతానికి గురి చేసి దొంగగవతన భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకొన్నారని న్యాయం చేయాలని అభ్యర్థించారు. 3)బుక్కపట్నం మండలం బుచ్చాయగారిపల్లి గ్రామానికి చెందిన పి. శివశంకర్ తన ఆధీనంలో ఉన్న భూమీ యొక్క సమస్య ను పరిష్కారం చేయాలని కోరారు.ఈ రోజు కార్యక్రమంలో పుట్టపర్తి- 67, పెనుకొండ- 46, ధర్మవరం- 54, కదిరి- 33అర్జీలు, మొత్తం 200 అర్జీలను స్వీకరించడం జరిగిందని తెలిపారు.

## వంగూరులో డా.ఎల్వి ప్రసాద్

# కంటి ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ

◆ పాల్గొన్న ఎమ్మెల్యేలు చింతమనేని, బడేటి, ఆరిమిల్లి, జేడీ శీలం పలువురు ప్రముఖులు

◆ రాష్ట్రస్థాయిలో వంగూరులో డా ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఏర్పాటు

**దెందులూరు ఆగస్టు 18 నవభూమి :** దేశంలోనే అత్యంత పేరు పొందిన డాక్టర్ ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిని రాష్ట్రస్థాయిలోనే అత్యంత పెద్ద ప్రాజెక్టుగా తన నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. సోమవారం దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం వంగూరు గ్రామంలోని వంగూరు లక్ష్మీపురం గ్రామాలకు చెందిన కాసరనేని గోపాలకృష్ణయ్య కాసరనేని పరిపూర్ణ ఆలోచనలకు అనుగుణంగా లక్ష్మీపురం గ్రామానికి చెందిన దాత ప్రముఖులు దమయంతి 10 కోట్లు విలువ చేసే తన 11 ఎకరాల భూమిని డాక్టర్ ఎల్.వి ప్రసాద్ ఆసుపత్రి నిర్మాణానికి భూమిని దానం చేసి దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి, తణుకు శాసనసభ్యులు ఆరిమెల్లి రాధాకృష్ణ, కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్, మాజీ కేంద్రమంత్రి, మాజీ ఎంపీ జేడీ శీలం చేతుల మీదుగా ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సంస్థల ఎగ్జిక్యూటివ్ ప్రశాంత్ గర్గే కు వారు కసరనేని విద్యాసాగర్, దమయంతి ఉచితంగా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి యాజమాన్యానికి అందజేశారు.దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ అధ్యక్షతన పెదవేగి మండలం వంగూరు గ్రామంలో డా.ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ – కాసరనేని గోపాల కృష్ణయ్య క్యాంపస్ – కాసరనేని పరిపూర్ణ లక్ష్మీ ఐ సెంటర్ – నూతన కంటి ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ ఐ సెంటర్,తో పాటు శ్రీమతి వాణీ శ్రీరామ్ రెండు కోట్ల రూపాయల విరాళాన్ని అందించారు. వీరితోపాటు మాజీ రిజర్వాయర్ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు కోటి రూపాయలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఎగ్జిక్యూటివ్ ప్రసాద్ కార్గే మాట్లాడుతూ అతిపెద్ద కంటి ఆసుపత్రి తో పాటు ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ సెంటర్ మరియు చూపు లేని వారికి ఉపాధి కల్పించే విధంగా శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ముదు విడతల్లో ఎల్వి ప్రసాద్ ఆసుపత్రి ట్రైనింగ్ సెంటర్, ఉపాధి కల్పించేందుకు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. దీంతో పాటు గుడిపాడు గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త వంశీ సీడ్స్ అధినేత దాత రాయంకుల రామారావు స్పందించి సంవత్సరానికి 10 లక్షలు చొప్పున 10 సంవత్సరాల వరకు కోటి రూపాయలు ఈ ఆసుపత్రికి విరాళం అందిస్తారని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ







ప్రపంచంలోనే ఎల్వి ప్రసాద్ ఆసుపత్రికి అతి తక్కువ ధరకు నాణ్యమైన కంటి వైద్యాన్ని అందించడంతోపాటు పేదలకు సైతం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించినందుకు డాక్టర్ ఎల్వి ప్రసాద్ ఆసుపత్రికి ఏడవ స్థానం ప్రపంచంలోనే దక్కిందని వారు తెలిపారు. త్వరలో ఎల్వి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో హెూం బేసిక్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని ఆ సంస్థ ప్రకటించారు. 10 కోట్లు విలువ చేసే భూమిని దానం చేసిన కసరనేని కుటుంబానికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ విజయవాడ రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఏలూరు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్,తో పాటు డాక్టర్ సి.కే రాజు ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామసీత, మాజీ బ్యాంకు అధ్యక్షులు ఉండవల్లి వెంకట్రావు, వంగూరు సర్పంచ్ శీలి రూతు జోసెఫ్, కాంగ్రెస్ పార్టీ దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ ఆలపాటి నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంగూరు లక్ష్మీపురం గ్రామస్తులు, టిడిపి మండల అధ్యక్షులు ఈడుపుగంటి అనిల్ కుమార్, పార్టీ నాయకులు ఉన్నారు

## ఆగస్ట్ 30 తేదీ విజయవాడలో జరిగే సంచారఅర్ధ సంచార విముక్త

# దినోత్సవంకు తరలిరాండి

**అనంతపురం ఆగస్టు 18 నవభూమి:** భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీ లాల్బు నాగేంద్ర అధ్యక్షతన స్థానిక ఆర్ అండ్ బి అతిథిగృహం నందు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ సీనియర్ నాయకులు చిరంజీవి రెడ్డి వెంకటేస్వర రెడ్డి లలిత్ కుమార్ రత్నయ్య అల్లాడి రామచంద్రయ్య బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు అశోక్ రెడ్డి ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ మాట్లాడుతూ సంచార జాతుల కోసం భారతీయ జనతా పార్టీ "స్ఫూర్తి" కార్యక్రమం ఆగస్ట్ 30,31 తేదీలన సంచార జాతుల విముక్త జాతుల దినోత్సవం పురస్కరించుకుని సంచార "జాతులం సదాచార వారసులం సంస్కృతుల వారధులం" అనే నినాదంతో భారతీయ జనతా పార్టీ ఈ నెల 30 తేదీన విజయవాడ వెన్యూ ఫంక్షన్ హాల్ వద్ద సంచార సమాజాన్ని స్ఫూర్తిప్రధాతలుగా తెలుపుతూ "స్ఫూర్తి" కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పీ వీ ఎన్ మాధవ్ పిలుపుతో రాష్ట్రంలో సంచార కులాల పెద్దలను బిజెపి ఆహ్వానిస్తుంది జాతీయ నాయకులు కేంద్ర మంత్రులు అతిథులుగా పాల్గొనే ఈ కార్యక్రమం ద్వారా సంచార కులాల వృత్తులు కలలు ప్రదర్శించడం శోభయాత్ర నిర్వహించడమే కాకుండా కళాకారులకు ఉద్యమ నాయకులకు అవార్డు గ్రహీతలకు కళాకారులకు సత్కారాలు వుంటాయని రాష్ట్రంలో ఎన్ టీ డీ ఎన్ టి సంఘాలు కుల సంఘాలు నాయకులు కుల పెద్దల ఆశీస్సులు వారి సహకారంతో భారతీయ జనతా పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా " స్ఫూర్తి " కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని సంచార సమాజం సమస్యలు దీర్ఘకాళిక అంశాలపై కూడా రూట్ మ్యాప్ ప్రకటించుకుంటామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంచార సమాజం లో వివిధ సంచార సంఘాలు మేధావులు నాయకులు కుల పెద్దలు యువత మహిళలు అందరు "స్ఫూర్తి " కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ ఆహ్వాన కరపత్రిక విడుదల చేశారు. జిల్లాలో సంచార కులాలను కలసి అందరిని ఆహ్వానిస్తామని సంచార సమాజం ఆత్మగౌరవం చరిత్ర త్యాగం పోరాటపటిమ ఎదుర్కొంటున్న సమస్యలు డిమాండ్లు మిగతా సమాజానికి ప్రభుత్వాలకు మరియు అధికారులకు తెలిసే విధంగా ఒక పెద్ద పండుగలా "విముక్త జాతుల దినోత్సవాన్ని" జరుపుకునేలా స్ఫూర్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేఎం శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్, నాగరాజు, కార్యదర్శి నాగేంద్ర ,ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు రంజిత్ నాయక్ ,ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మల్లోబులు ,ఓ బి సి మోర్చా రాష్ట్ర నాయకులు అశోక్ ,గోవర్ధన్ రాజశేఖర్ చక్రధర్ యాదవ్ ,శివ ,గణేష్ ,మీడియా ఇన్చార్జ్ సోమయ్య పాల్గొన్నారు.



# వర్షాల వేళ ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలి

**జిల్లాలో పలు చోట్ల పిడుగులు పడే అవకాశం**

**సురక్షితమైన భవనాల్లో ప్రతి ఒక్కరూ ఆశ్రయం పొందాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**



**అనంతపురం, ఆగస్టు 18 నవభూమి :**వర్షాల వేళ ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సూచించారు. ఏపీ విపత్తుల సంస్థ సూచనల మేరకు జిల్లాలో పలు చోట్ల పిడుగులు పడే అవకాశం ఉందని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడేప్పుడు చెట్లు, టవర్స్, పోల్స్, పొలాలు, బహిరంగ ప్రదేశాల్లో ఎవరూ ఉండరాదన్నారు. సురక్షితమైన భవనాల్లో ప్రతి ఒక్కరూ ఆశ్రయం పొందాలని, వర్షాల వేళ అందరూ తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి రూ.కోటి విరాళం ప్రకటించిన రామారావుకు పలువురు ప్రశంసలు







**దెందులూరు ఆగస్టు 18 నవభూమి :** మొక్కజొన్న విత్తన సరఫరా లో జిల్లాలోని అత్యంత రైతులతో సంబంధాలు కలిగి ప్రజాధరణ కలిగిన ప్రముఖ పారిశ్రామికవేత్త గుడిపాడు గ్రామానికి చెందిన ప్రముఖులు వంశీ సీడ్స్ మొక్కజొన్న సీడ్స్ అధినేత రాయకుల రామారావు పెదవేగి మండలం వంగూరు లక్ష్మీపురం గ్రామాల పరిధిలో పేదల కోసం నూతనంగా నిర్మించనున్న ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి నిర్మాణానికి సంవత్సరానికి 10 లక్షల చొప్పున 10 సంవత్సరాల పాటు కోటి రూపాయల విరాళాన్ని నాయకుల రామారావు ప్రకటించిన నేపథ్యంలో వంశీ సీడ్స్ అధినేత రామారావును దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి, కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్, తణుకు శాసనసభ్యులు ఆరిమెల్లి రాధాకృష్ణ, విజయవాడ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు, మాజీ కేంద్రమంత్రి జేడీ శీలంతో పాటు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఎగ్జిక్యూటివ్ డాక్టర్ ప్రశాంత్ గార్గే, ప్రముఖులు దమయంతి పలువురు ఘనంగా రామారావు శాలువా బొకేతో ఘనంగా సన్మానించారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కేంద్రమంత్రి జేడి శీలంను కలిసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆలపాటి నరసింహమూర్తి

**మాజీ కేంద్రమంత్రి జేడీ శీలంను కలిసిన దెందులూరు అసెంబ్లీ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆలపాటి**



దెందులూరు ఆగస్టు 18 నవభూమి : కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు పూర్తి స్థాయిలో కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు మాజీ కేంద్రమంత్రి జేడీ శీలం అన్నారు. సోమవారం దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కన్వీనర్ ఆలపాటి నరసింహమూర్తి మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కేంద్రమంత్రి మాజీ ఎంపీ జేడీ శీలం ను కలిసి బెంగుళూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితులను వివరించారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని తన సహకారం ఉంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ శ్రీమతి వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాలతో ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రాంతీయతంగా పోరాటం చేస్తున్నారని ఆలపాటి నరసింహమూర్తి తెలిపారు.

# వైభవంగా గంగానమ్మ జాతం

**దెందులూరు ఆగస్టు 18 నవభూమి:** వైభవంగా గంగానమ్మ జాతర. చల్లని తల్లి గంగానమ్మ చల్లగా చూడు అంటూ భక్తులు గంగానమ్మ ను భక్తిశ్రద్ధలతో ఆరాధించారు, శనివారపుపేట పడమర వీధి గంగానమ్మ జాతర ఆదివారము ఘనంగా నిర్వహించారు, వంద ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ ఆలయం కు కోరిన కోర్కెలు తీర్చే దేవతగా ప్రసిద్ధి చెందింది, జాతర సందర్భంగా ఉదయం విశేష పూజలు, అభిషేకాలు, ప్రత్యేక అలంకారం చేశారు, మహిళలు కుటుంబసభ్యులతో సహా పూజలు చేసి మొక్కుబడిలు చెల్లించుకున్నారు, నైవేద్యం సమర్పించారు, అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ఆసీనులు గావించి మేళతాళాలు, మంగళ వాయిద్యాలు నడుమ పురవీధుల్లో లో ఊరేగించారు, అమ్మవారిని కనులారా చూసి తన్న యత్నం చెందారు, శనివారపు పేట సొసైటీ డైరెక్టర్ సోమిశెట్టి రామ్మోహన్రావు, బెల్లా ని వెంకన్న, వాసా అన్నవరం, కత్తుల శ్రీనివాస్, చిత్తూరు ప్రసాద్ ,వెదురుపాక ప్రసాద్, పూర్ణచంద్రరావు, ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.



నవభూమి
www.navabhoomi.in
6 | విజయవాడ
బుధవారం
19 ॥ జులై,2025

## సిఐటియు జెండా ఆవిష్కరించి ఎస్సై విజయ్ కుమార్



**బాపట్ల - నవభూమి :** బాపట్ల పట్టణం సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) ఆధ్వర్యంలో పాండురంగాపురం ఆటో వర్కర్స్ యూనియన్ ఆటో స్టాండ్ సోమవారం ఏర్పాటు చేయడం జరిగింది ఈ నూతనంగా ఏర్పాటు చేసిన ఆటో స్టాండ్ ను బాపట్ల పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ విజయ్ కుమార్ సిఐటియు జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసి బస్సు సౌకర్యంలేని మారుమూల గ్రామాలకు ఆటోలు నడుపుతూ ప్రజలకు రవాణా సౌకర్యాలు కల్పిస్తూ ఆటో కార్మికులు ఉపాధి పొందడం అభినందనీయం. అయితే ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పరిమిత వేగంతో ఆటోలో ప్యాసింజర్లను పరిమితంగా ఎక్కించుకొని సురక్షితంగా గమ్యం చేర్చాలన్నారు. ఆటో కార్మికులు ఐక్యత కలిగి యూనియన్ ఏర్పాటు చేసుకొని నూతన కమిటీ ఏర్పాటు చేసుకోవడం మంచి పరిణామం అని అన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు, మత్తు పానీయాలకు బానిసలు కాకుండా సక్రమమైన మార్గంలో జీవనం సాగిస్తూ మంచి నడవడిక కలిగి ఉండాలని అని యస్.ఐ. అన్నారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని కార్మికుల ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు. నాయకులు కె. శరత్, ఆటో యూనియన్ నూతన కార్యవర్గ సభ్యులు అధ్యక్ష-కార్యదర్శిలు: బి. రాఘవరెడ్డి, కె. ప్రేమ్ చక్రవర్తి, కోశాధికారి: జి. శివారెడ్డి మరియు కార్మికులు శ్రీనివాసరెడ్డి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సార్ రెండు ఫోటోలు రావాలి సార్

### ల్యాండ్ రిసర్వే సద్వినియోగం చేసుకోవాలి



**ఉప్పలగుప్తం (నవభూమి):** ఉప్పలగుప్తం గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం మండల మేజిస్ట్రేట్ వాస దివాకర్ ఆధ్వర్యంలో రైతులకు మీయొక్క భూములు సరిగ్గా కొలతగా ఉన్నాయి లేదో మీయొక్క విఆర్ఓలకు తెలియజేయాలని ఈ కార్యక్రమంలో మండల సర్వేర్ శేఖర్, వానపల్లి పాలెం సర్పంచ్ నల్ల వెంకటేశ్వరరావు, చిక్కం పెద్దబ్బులు, రవణం మధు, చిక్కం విశ్వనాథం, చిక్కం సూర్య భగవాన్లు, మోటూరి విశ్వనాథం నీటి సంఘం డైరెక్టర్ దున్నల ఆది బాబు, వీఆర్వోలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పర్చూరు నియోజకవర్గంలో 11 దేవాలయాలకు ధూపదీప నైవేద్య పథకం మంజూరు: ఏలూరి కృషి



**పర్చూరు, ఆగస్టు 18 (నవభూమి):** పర్చూరు నియోజకవర్గంలో 11 దేవాలయాలు ధూప దీప నైవేద్యం పథకం మంజూరు చేస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ కే రామచంద్ర మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు.ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో ప్రభుత్వం నియోజకవర్గంలో 11 దేవాలయాలను ధూప దీప నైవేద్యం పథకం కిందకి తీసుకొచ్చింది. ఆయా దేవాలయాలకు నెలకు రూ.10,000 చొప్పున ప్రభుత్వం నిధులు మంజూరు చేయనుంది. అర్చకుల వేతనం కింద రూ.7000, ధూప దీప నైవేద్యానికి రూ. 3000 వెచ్చించనున్నారు. దీంతో పలు దేవాలయాల్లో నూతన శోభ సంతరించుకొనుంది. అర్చకులు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ వివరాలు ఇలా ఉన్నాయి...పర్చూరు మండలం తన్నీరు వారి పాలెం గ్రామంలోని శ్రీ కోదండ రామాలయం, పోలేరమ్మ అమ్మవారి ఆలయం, నూతలపాడు శ్రీ పద్మాలంకమ్మ అమ్మవారి దేవస్థానం , ఎర్రం వారి పాలెం గ్రామంలోని విజయ గణపతి స్వామి దేవస్థానం, మార్టూరు మండలం బొల్లాపల్లి శ్రీ సీతారామ స్వామి దేవస్థానం, తాటివారి పాలెం గ్రామంలోని శ్రీ సీతా రామస్వామి దేవస్థానం, శ్రీ గోవింద మాంబ సమేత బ్రహ్మేంద్ర దేవస్థానం , ఇంకొల్లు మండలం వంకాయలపాడు శ్రీ పోలేరమ్మ దేవస్థానం, శ్రీ సిద్ధి వినాయక టెంపుల్, శ్రీ పుట్లల కామేశ్వరి అమ్మవారి దేవస్థానం, సుబ్బారెడ్డి పాలెం గ్రామంలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయం ఉన్నాయి.

## వధూవరులను ఆశీర్వదించిన ప్రజా ప్రతినిధులు నాయకులు



**ఆత్మకూరు నవభూమి ఆగస్టు 18:** ఆత్మకూరు మునిసిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న శ్రీనివాసులు వివాహానికి హాజరైన ఆత్మకూర్ టిడిపి నాయకులు ప్రజా ప్రతినిధులు వధూవరులను ఆశీర్వదించారు. వివాహానికి హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజ రెడ్డి ,ఆత్మకూరు మునిసిపల్ వైస్ చైర్మన్ సర్దార్ ,20 వ వార్డు కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి ,03 వ వార్డు కౌన్సిలర్ గౌస్ ,14వ వార్డు కౌన్సిలర్ పెంచలయ్య ,05 వార్డు కౌన్సిలర్ మహబూబ్ బాషా ,9వ వార్డు టిడిపి నాయకులు కొప్పల చిన్నపరెడ్డి,18 వ వార్డు కౌన్సిలర్ గంధర్ల వేణు ,01 వార్డు కౌన్సిలర్ రాజశేఖర్ ,పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

## అభివృద్ధి పనుల ద్వారా ప్రజల ప్రయోజనానికే అంకితమవుతా

**అమలాపురం .ఆగస్టు18( నవభూమి ప్రతినిధి):** అభివృద్ధిపనులకే ప్రాధాన్యత . ఇస్తూ ప్రజా ప్రయోజనాలకి అంకితమవుతాన ని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు స్పష్టం చేసారు. అమలాపురం పట్టణం లో అనేక అభివృద్ధి పనులకు సోమవారం ఆయన శ్రీ కారం చుట్టారు. చేపల మార్కెట్ లో 40 లక్షల రూపాయలతో నిర్మించే చేపల షెడ్డులకు శంకుస్థాపన చేశారు మున్సిపల్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్సు హాలును ప్రారంభించారు . 27వ వార్డులో యానిమల్ బర్త్ కంట్రోలు కేంద్రము ను ప్రారంభించారు . అనంతరం 29వ వార్డులో 40 లక్షలతో అధునీకరించే స్మశాన వాటికను సందర్శించి పనులను పరిశీలించారు. ఆయా కార్యక్రమాల లో ఆయన వెంట మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి నాగేంద్ర మణి ఆముడా చైర్మెన్ అల్లాడి స్వామినాయుడు కౌన్సిలర్ బండారు గోవింద్ . తిక్కిరెడ్డి నేతాజీ బొర్రా వెంకటేశ్వరరావు ఆర్ డి ఎస్ ప్రసాద్ మేడిద శ్రీ ను. మున్సిపల్ కమీషనర్ నిర్మల్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.



### సొంత ఊరు ప్రజల కోసం

# కోట్లాది రూపాయలను విరాళంగా..

◆ అందిస్తున్న శ్రీ కాసరనేని దమయంతి రాజు దంపతులకు నా ప్రత్యేక అభినందనలు

**దెందులూరు, ఆగస్టు 18 నవభూమి :** ఒక మంచి సంకల్పంతో , ప్రపంచ స్థాయి గుర్తింపు కలిగిన ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో 27 నాటికి పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానున్న ఈ నేత్ర సంరక్షణ కేంద్రం నిర్మాణానికి అన్ని విధాల అండగా ఉంటామని : దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ వెల్లడిలితమ ఆశయాల సాకారం కోసం, ప్రజల సంక్షేమం కోసం తొలి నుంచి అన్ని విధాల అండగా నిలుస్తున్న దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఐఏఎస్ దంపతులు శ్రీ కాసర్నేని రాజు దమయంతి .దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం వంగూరు గ్రామంలో ప్రఖ్యాత ఎల్.వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో నేత్ర సంరక్షణా కేంద్రానికి భూమి పూజ నేత్ర సంరక్షణా కేంద్రానికి దాదాపు రూ.10కోట్ల రూపాయల భూమిని , రూ.2కోట్ల రూపాయల నగదును విరాళంగా అందించిన మాజీ ఐఏఎస్ అధికారులు శ్రీ కాసరనేని.రాజు మరియు శ్రీమతి దమయంతి దంపతులను అభినందించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ నూతన నేత్ర సంరక్షణ కేంద్రానికి "కాసరనేని గోపాలకృష్ణయ్య ప్రాంగణం - కాసరనేని పరిపూర్ణ లక్ష్మీ నేత్ర సంరక్షణా కేంద్రం గా నామకరణం.అదేవిధంగా ఐ కేర్ సెంటర్ కు అప్రోచ్ రోడ్డు కోసం భూమిని విరాళంగా ఇచ్చిన శ్రీ కాసరనేని సాగర్ గారిని, ఆసుపత్రి నిర్మాణానికి రూ.కోట్ల రూపాయల విరాళం అందించిన శ్రీమతి వాణి శ్రీరామ్ గారిని, రూ.కోటి రూపాయల విరాళం ప్రకటించిన రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు గారికి, మరో కోటి రూపాయల విరాళం ప్రకటించిన రామారావు గారిని సహా నిర్మాణానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న దాతలకు ప్రత్యేకంగా అభినందించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ముఖ్యంగా తన దెందులూరు నియోజకవర్గంలో ఐ కేర్ సెంటర్ ఏర్పాటు చేయడంతో పాటు పేద ప్రజలకు కంటి సమస్యల నివారణకు, చికిత్సకు, హోం కేర్ సేవలకు, అంధత్వ నిర్మూలనకు, అంధుల జీవనోపాధికి ప్రత్యేక శిక్షణ ఇవ్వటానికి ముందుకు వచ్చి ఐ కేర్ సెంటర్ బాధ్యతలు చేపట్టిన ప్రపంచ ప్రఖ్యాత కంటి వైద్యుల సేవా సంస్థ ఎల్.వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వారికి, కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ చైర్మన్ శ్రీ డాక్టర్.ప్రశాంత్ గార్గ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ భూమిపూజ కార్యక్రమం అనంతరం సభా వేదికలో గ్రామస్తుల సమక్షంలో ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో






భూమికి సంబంధించిన పత్రాలను ఎల్ వి ప్రసాద ఐ ఇన్స్టిట్యూట్ చైర్మన్ ప్రశాంత్ గార్గ్ గారికి అందిందించిన దాతలు, మాజీ ఐఏఎస్ అధికారుల దంపతులు శ్రీమతి కాసరనేని దమయంతి శ్రీ రాజు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మాజీ మంత్రి,మాజీ ఎంపీ జేడీ.శీలం , జార?ండ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ శ్రీ కే.రాజు ఏలూరు ఎమ్మెల్యే శ్రీ బడేటి రాధాకృష్ణయ్య చంటి , తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే శ్రీ గద్దె రామ్మోహన్, కైకలూరు ఎమ్మెల్యే శ్రీ కామినేని శ్రీనివాస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ శ్రీ రెడ్డి అప్పలనాయుడు దెందులూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమతి గారపాటి రామ సీత , ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పెద్ది బోయిన శివప్రసాద్ దెందులూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఆలపాటి నరసింహమూర్తి గారు, సహా పలువురు ప్రజాప్రతినిధులు, %ాఎ% ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ప్రతినిధులు, పలువురు డాక్టర్లు, కూటమి నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు

### పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై


# ప్రత్యేక దృష్టి పెట్టాలి



**అనంతపురం, ఆగస్టు 18 నవభూమి బ్యూరో:** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎన్)కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, మల్లికార్జునుడు, ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి 550 అర్జీలను స్వీకరించారు.శిక్షణ అనంతరం తిరిగి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ :అంతకుముందు ముస్సోరీలో ఐఏఎస్ అధికారుల కోసం నిర్వహించిన మిడ్-కెరీర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ యొక్క 23వ రౌండ్ ఫేజ్ %×××% శిక్షణలో పాల్గొని.. తిరిగి అనంతపురం జిల్లా కలెక్టర్ గా డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు డిఆర్ఓ పూలమొక్క అందజేసి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముస్సోరీలో ఐఏఎస్ అధికారుల కోసం నిర్వహించిన మిడ్-కెరీర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ (%వీజూ%) యొక్క 23వ రౌండ్ ఫేజ్ శిక్షణలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి 75 మంది ఐఏఎస్ అధికారులు ఇందులో పాల్గొనడం జరిగిందన్నారు. ఈ సమయంలో ఇంచార్జి జిల్లా కలెక్టర్ గా ఉన్న జాయింట్ కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు కూడా బాగా నిర్వహించారన్నారు. ఆయా శాఖల పరిధిలో రాబోయే ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను తమకు తెలియజేయాలన్నారు. కంటెంప్ట్ కేసులకు సంబంధించిన ఏదైనా పెండింగ్ ఉంటే తెలపాలన్నారు.పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా శాఖల జిల్లా అధికారులు నాణ్యతగా అర్జీలను పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. రీఓపెన్ కాకుండా అర్జీలను సకాలంలో, గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. అర్జీలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, జడ్పి సిఈఓ శివశంకర్, డీపీఓ నాగరాజు నాయుడు, ఎపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రిశేఖర్, మైన్స్ డిడి ఆదినారాయణ, డ్వామా పిడి సలీమ్ భాష, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.ఆత్మారావు, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, హౌసింగ్ పిడి శైలజ, డిసిఓ అరుణకుమారి, డివిఈఓ వెంకటరమణ నాయక్, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, డిటిసి వీర్రాజు, జిల్లా పరిశ్రమల శాఖ జిఎం శ్రీనివాసరావు, కలెక్టరేట్ సెక్షన్ ల సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, రియాజుద్దీన్, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, ఆయా శాఖల జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ మార్గదర్శకుడిగా చదలవాడ హరీష్ కుమార్

**ఆత్మకూరు నవభూమి ఆగస్టు18:** ఆత్మకూరు నియోజవర్గ జనసేన యువనేత చదలవాడ హరీష్ కుమార్ రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్గదర్శకులుగా ఎంపిక కావడం పట్ల జనసేన పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.ఆత్మకూరుకు చెందిన హరీష్ కుమార్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి 4 పథకంలో భాగంగా ఆత్మకూరు నియోజకవర్గంలోని మహిమలూరు గ్రామానికి చెందిన షేక్ రిజ్వానా కుటుంబాన్ని స్వయంగా దత్తత తీసుకొని, వారి ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేసినారు .ఆత్మకూరు జనసేన యువనేత చదలవాడ హరీష్ కుమార్ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్గదర్శకులుగా ఎంపికయ్యారు.ఈ గౌరవప్రదమైన సందర్భంలో 19-08-2025, మంగళవారం విజయవాడలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ప్రశంసా పత్రము సన్మానం అందుకోనున్నారని జనసేన ఏ ఎస్ పేట మండలం కన్వీనర్ అక్బర్ తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గానికే కాకుండా, మొత్తం నెల్లూరు జిల్లాకు గర్వకారణమైన ఘనత సాధించారని తెలిపారు. ప్రజల పట్ల హరీష్ కుమార్కు ఉన్న అనురాగం, సేవా తపనతో, ఎల్లప్పుడూ వారి ప్రజల పక్కన నిలుస్తూ, నిజమైన ప్రజానాయకుడిగా నిలిచారని తెలిపారు. చదలవాడ హరీష్ కుమార్ చేసిన సేవలకు రాష్ట్రస్థాయి లో ఉత్తమ అవార్డు పొందడం సంతోషమన్నారు.ఆత్మకూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు చదలవాడ హరీష్ కుమార్ కి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.





## సోమవరపు పాడులో నూతన మసీదును ప్రారంభించిన చింతమనేని





**దెందులూరు ఆగస్టు 18 నవభూమి :** దెందులూరు మండలం సోమవరపు పాడు పరిధిలో నూతనంగా నిర్మించిన మసీదును దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక నమాజ్ కార్యక్రమంలో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం సంఘ పెద్దలు చింతమనేని బొకేను అందజేసి స్వాగతం పలికారు. ఆయన వెంట దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్, తెలుగు యువత నియోజవర్గ అధ్యక్షులు మోత్కూరి నాని బాబు, సోమవరపాడు బ్యాంక్ అధ్యక్షులు మాగంటి నాని, మాగంటి గిరిధర్ వంశీ పలుగు నాయకులు ఉన్నారు.

## ఒంగోలు మున్సిపల్ కార్మికుల ఆందోళన




**ఒంగోలు, ఆగస్టు 18 (నవభూమి):** ఒంగోలు పట్టణంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం కానందుకు నిరసనగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్, సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు.కార్మికులపై అసభ్యకరంగా ప్రవర్తించిన మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ వ్యాఖ్యలకు నిరసనగా ఈ ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నగర కార్యదర్శి టి.మహేష్, మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ %-% కార్మికుల స్థానిక సమస్యలు ఏటేటా పెరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. గత కొన్నేళ్లుగా 25 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయినప్పటికీ రక్షణ చర్యలు తీసుకోవడం లేదని, సేఫ్టీ మెటీరియల్, కనీస వేతనాలు, ఈఎస్ఐ కార్డులు, కోవిడ్ సమయంలో పనిచేసిన కార్మికులకు హక్కులు అందించడం లేదని పేర్కొన్నారు.అధికారులు సమస్యల పరిష్కారం కోసం జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో సమ్మెకు దిగుతామని కార్మికులు హెచ్చరించారు. ధర్నా అనంతరం మేయర్ గంగాడ సుజాతకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు జి.నరసింహం, టీ.విజయమ్మ, రాగే రాములు, లక్ష్మీకాంతం, కోటేశ్వరి, మోహన్ రావు, కోటేశ్వరరావు, వంశీ, దివ్య, అనిత, పద్మ, జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.


## భోగాపురంలో కళా జాతర కార్యక్రమం




**దెందులూరు ఆగస్టు 18 నవభూమి :** ఏలూరు జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం జిల్లా పంచాయతీ అధికారి గారి ఆధ్వర్యంలో పెదవేగి మండలం ఎం డి ఓ సారథ్యంలో భోగాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు సెక్రటరీ గారి నేతృత్వంలో స్వచ్ఛతాహి సేవ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రజల చేతిలో ప్రభుత్వం పరిసరాల పరిశుభ్రత ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన తదితర అంశాలపై కీర్తన కల్చరల్ సొసైటీ ఎం ప్రశాంత్ కుమార్ కళాజాత బృందం భోగాపురంలోని వైయస్సార్ కళాజాత బృంద సభ్యులు ఎం ప్రశాంత్ కుమార్ ఎం శ్రీదివ్య పాల్గొని ఉన్నారు

## పెద్దేరు జలాశయం ద్వారా 500 క్యూ సెక్కుల నీరు విడుదల

**మాడుగుల ఆగస్టు 19 నవభూమి:** మండలం లోని జాలంపల్లి గ్రామం లో పెద్దేరు జలాశయం ద్వారా సోమవారం మధ్యాహ్నం 500 క్యూ సెక్కుల నీటిని విడుదల చేసినట్లు జలాశయ ఏఈ సుధాకర్ రెడ్డి తెలిపారు.జలాశయం నీటి మట్టం 137 మీటర్లు కాగా 135.90 మీటర్ల కి చేరుకుంది. 770 క్యూ సెక్కుల వరద నీరు చేరడం తో నాలుగో గేట్ ద్వారా నీటిని విడుదల చేశామని సుధాకర్ తెలిపారు.ఎప్పటికప్పుడు జలాశయం వద్ద పరిస్థితిని పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు.



నవభూమి
www.navabhoomi.in


# కుల మతాలకు అతీతంగా సమాజాభివృద్ధి జరగాలి

**ఆత్మకూరు నవభూమి ఆగస్టు 18:**దేశంలో కులాలు మతాలకు అతీతంగా సమాజం అభివృద్ధి పదంలో నడవాలని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని ఉలవ దిబ్బలో ఆ పార్టీ నాయకులు పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ రాష్ట్ర ఇంచార్జ్ హసేన్ బేగ్ మాట్లాడారు. కుల మత ప్రాంతాలకు అతీతంగా సమాభివృద్ధి జరగాలని ఆ దిశగా ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు.ఆగస్టు 24న ఢిల్లీలో ఖైయ్యేత్ ఏ మిల్లత్ కేంద్ర కార్యాలయం నూతన ప్రారంభోత్సవానికి నెల్లూరు జిల్లా నుండి బాధ్యులు బయలుదేరుతున్నామని తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ షకూర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క పేదవారికి సాగుభూమి ఇచ్చి ఆర్థిక పరిపుష్టికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఆత్మకూరు పట్టణంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సాగుభూమికి దరఖాస్తు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థలపై పార్టీ స్పందించి పనిచేస్తుందని తెలిపారు. అన%శీ%తరం ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పట్టణ కన్వీనర్ గా సయ్యద్ మున్వర్, ఉలవ దిబ్బ ఇన్చార్జిగా నగ్మా ,14వ వార్డ్ ఇన్చార్జిగా సలాం , 15వ వార్డు ఇన్చార్జిగా ఉమ్మి హాని నీ ఎన్నుకున్నారు.. ఈ కార్యక్రమంలో నందవరం నాయకులు కరీముల్లా పలువురు ముస్లిం నాయకులు పాల్గొన్నారు.




# విశాఖ ఉక్కులో ఒకే రోజు 32 విభాగాలు ప్రైవేటు పరం



**మాడుగుల ఆగస్టు 19 నవభూమి:**విశాఖ ఉక్కులో 32 విభాగాలను ప్రేవెటు పరం చేస్తు విశాఖ ఉక్కు ఆంధ్రులహక్కు అనే నినాదాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం సమాధి చేసారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న పేర్కొన్నారు సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ చరిత్ర లో ఇది చీకటి రోజని అన్నారు.విశాఖ ఉక్కు ఆంధ్రులు హక్కు అని నాడు పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును బిజెపికి ఇది మాయన మచ్చగా మిగిలి పోతుందని తెలిపారు, ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా, నిరంకుశ వైఖరితో ఏక పక్షంగా నిర్ణయంతో విశాఖ ఉక్కులోని 32 విభాగాలను ప్రైవేట్ పరం చేయడానికి కార్యాచరణకు పూనుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు ముఖ్యంగా ఆనాటి నాయుకుల పోరాటస్ఫూర్తిని అంది పుచ్చు కోలేక స్వార్ధంతో తల్లడిల్లుతున్న ప్రజలు తలదించుకో వలసిన రోజని అన్నారు.ఇలాంటి రోజు వస్తుందని కలలో కూడా ప్రజలు ఉహించ ఉండరని తెలిపారు, ఒకే సారి 32 విభాగాలకు ఉక్కు యాజమాన్యం టెండర్లు విడుదల చేసిందన్నారు.దీంతో విశాఖ ఉక్కుఆంధ్రుల హక్కు అన్న నినాదం పూర్తిగా సమాధి అయి పోయిందని తెలిపారు విశాఖ ఉక్కును సాధించడానికి ఆనాటి నాయకులు ఎంతో పెద్ద పోరాటాన్ని చేశారని అలనాటి పోరాటంలో బిజెపి ఉండి ఉండె ఉండి ఉంటే పోరాటం యెక్క విలువ ఏమిటో బిజెపికి అర్దం అయ్యి ఉండేదని తెలిపారు ఎంతో మంది తమ పదవులకు రాజీనామాలు చేసి వేలాది మంది రైతులు భూములు త్యాగాలు చేసి 32 మంది అసువులు బాసి చివరకు విశాఖ ఉక్కును సాధించు కున్నారని తెలిపారు నేడు కూటమి ప్రభుత్వం పుణ్యమా! అని ప్రభుత్వ రంగం నుంచి విశాఖ ఉక్కు చేజారి పోతున్నాకూటమి ప్రభుత్వానికి కనీసం చలనం లేకుండా పోయిందని తెలిపారు కేంద్రం లోని నరేంద్రమోడీ ప్రభుత్వానికి తల వొగ్గి రాష్ట్ర ప్రయోజనాలను ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రయోజ నాలను తాకట్టు పెట్టేశారని మండిపడ్డారు దీంతో 2021 జనవరి నెలలో విశాఖ ఉక్కులో పెట్టుబడులను నూటికి నూరు శాతం ఉప సంహరించాలని చేసిన నిర్ణయం ఇప్పుడు అమలు చేయడానికి కేంద్రం జోరు పెంచేసిందని.ఇది అత్యంత దుర్మార్గమన్నారు ఇప్పటికే వేలాది మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించారని,తెలిపారు.ఇందులో స్టీల్ ప్లాంట్ కోసం భూములు ఇచ్చిన నిర్వాసితులు కూడ అత్యధిక సంఖ్యలో వున్నారని అన్నారు వారి స్థానంలో బీహార్,జార?ండ్ ఒరిస్సాల నుంచి కాంట్రాక్టు కార్మికులను నియమించడం భూములు ఇచ్చిన నిర్వాసీతులను నెట్టెయడం వంటి చర్యలకు బిజెపి పూను కుందన్నారు చేసిన వారికి తెలుస్తుంది కష్టం విలువ అన్నట్టుగా! పోరాటం చేసిన వారికి ప్రాణాత్యాగం చేసిన వారికి తెలుస్తుంది స్టీల్ ప్లాంట్ విలువ బిజెపి ఏమి తెలుస్తుందని స్టీల్ ప్లాంట్ విలువని అన్నారు,స్టీల్ ప్లాంట్ ప్రవేటికరణ పాపం కూటమి ప్రభుత్వానిదేనని వెంకన్న ప్రకటనలో స్పష్టం చేశారు.

# ఎమ్.కోడూరు వరద బీభత్సానికి ఇల్లు జలమయం






**మాడుగుల ఆగస్టు 19 నవభూమి:**మండలం లోని ఆదివారం కురిసిన వర్షానికి ఎమ్.కోడూరు గ్రామంలో మోద కొండమ్మ ఆలయం వద్ద ఇరిగేషన్ కాలువపై కొంతమంది పైపులు ఏర్పాటు చేయడం వలన కాలువలో వచ్చే నీరు పక్కనే ఉన్న గొల్లవీధి లోకి నీరు చేరింది.దీని వలన పలు ఇల్లు జలమయమయ్యాయి .గ్రామస్తులు రాత్రంతా భయాందోళనకు గురయ్యారు .ఈ విషయాన్ని మండల తహసిల్దార్ కు , ఇరిగేషన్ అధికారులకు తమ గోడును తెలుపుకున్నారు. దీనిపై గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు సోమవారం జేసీబీ సహాయం తో ఇరిగేషన్ కాలువపై ఉన్న పైపులను తొలగించి నీరు సక్రమంగా కాలువ ద్వారా వెళ్ళేలా చేశారు.ఈ కార్యక్రమం లో పంచాయితీ కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చర్చి నిర్మాణాన్ని సందర్శించిన ఎమ్మెల్యే బీవీ


**నందవరం,ఆగస్టు 18(నవభూమి):**నందవరం మండల పరిధిలోని హాలహర్వి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న టీవీఎం చర్చిని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా చర్చి నిర్మాణాన్ని పరిశీలించారు.కార్యక్రమంలో ముందుగా టీవీఎం చర్చి సంఘస్తులు ఎమ్మెల్యే బీవీకి ఘన స్వాగతం పలికి,సంఘ పెద్దలు సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి చర్చికి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.చర్చి నిర్మాణానికి తన వంతుగా లక్ష యాభై వేలు రూపాయలు ఇస్తానని తెలిపారు.అనంతరం చర్చిలో ప్రార్ధనలు చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్,టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణ రెడ్డి,మండల కన్వీనర్ ఖాసీం వలి,సొసైటీ చైర్మన్ ధర్మపురం గోపాల్,చర్చి ఫాస్టర్ జాన్ మోజెస్,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దావీదు,గ్రామ అధ్యక్షులు ఎర్రన్న,చర్చి సంఘ పెద్దలు, సంఘస్తులు,తదితరులు పాల్గొన్నారు.



## యూరియా వ్యవసాయానికి కాకుండా ఇతర అవసరాలకు

# ఉపయోగించారా అనేది కనిపెట్టాలి

- ఆయా శాఖల అధికారులు కలిసికట్టుగా తనిఖీలు నిర్వహించి 48 గంటలలోపు నివేదిక అందించాలి
- కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి




**అనంతపురం,ఆగస్టు 18 నవభూమి:** యూరియా వ్యవసాయానికి కాకుండా ఇతర అవసరాలకు ఉపయోగించారా అనేది కనిపెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో యూరియాపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ నెల వరకు 26,839 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, మొత్తం 29,527 మెట్రిక్ టన్నుల యూరియా లభ్యత ఉండగా, 26,008 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయించగా, ఇంకా 3,519 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. జిల్లాలో యూరియా వినియోగంపై డిఎస్ఓ, ఇండస్ట్రీస్, లేబర్, ఎక్సైజ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, డిటిసి, విజిలెన్స్ అండ్ ఫోర్స్మెంట్, పోలీస్, అగ్రికల్చర్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యూరియా వ్యవసాయానికి కాకుండా వేరేదానికి ఉపయోగించారా అనేది కనిపెట్టాలని, ఇందుకు సంబంధించి ఆయా శాఖల అధికారులు కలిసికట్టుగా తనిఖీలు నిర్వహించి 48 గంటలలోపు నివేదిక అందించాలన్నారు. పౌర సరఫరాల శాఖతో సమన్వయం చేసుకుని ఎడి.బి.ఎల్.యు యూనిట్లను తనిఖీలు చేయాలన్నారు. పరిశ్రమ, కార్మిక విభాగాలు



మరియు కాలుష్య బోర్డుతో సమన్వయం చేసుకుని ప్లైవుడ్/రెసిన్ యూనిట్ల తనిఖీలు చేయాలని, పరిశ్రమ, కార్మిక విభాగాలు మరియు కాలుష్య బోర్డుతో సమన్వయం చేసుకుని పెయింట్స్/వార్నిష్ యూనిట్ల తనిఖీలు చేయాలని ఆదేశించారు. తనిఖీలు నిర్వహించడానికి మండల స్థాయిలో రెవెన్యూ (తహశీల్దార్), వ్యవసాయం (ఎంఏఓ), పౌర సరఫరాలు (డిప్యూటీ తహసీల్దార్) మరియు పోలీసులు (సబ్ ఇన్‌స్పెక్టర్)లతో కూడిన బృందాలను ఏర్పాటు చేయాలని, అధికారులు తనిఖీలకు వెళ్లేటప్పుడు వారిని తీసుకుని వెళ్లాలన్నారు. యాదృచ్ఛికంగా తనిఖీలను నిర్వహించాలన్నారు. సరిహద్దు రాష్ట్రాలకు సబ్సిడీ యూరియాను, ఎరువులను అనధికారికంగా తరలింపును నిరోధించడానికి విజిలెన్స్, రవాణా మరియు పోలీసు శాఖల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎంత యూరియా కేటాయించారు, ఎంత పంపిణీ చేశారు, తదితర వివరాలకు సంబంధించిన నివేదిక అందించాలన్నారు. ఎరువుల నియంత్రణ చట్టం – 1985లో క్లాస్–25 ప్రకారం వ్యవసాయానికి కాకుండా ఇతర అవసరాలకు సబ్సిడీ ఎరువులు ఉపయోగించరాదన్నారు. అలా ఎవరైనా ఉపయోగిస్తే జరిమానా లేదా జైలు శిక్ష లేదా రెండూ విధించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, మల్లికార్జునుడు, ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిటిసి వీర్రాజు, జిల్లా పరిశ్రమల శాఖ జిఎం శ్రీనివాసరావు, మార్క్ ఫెడ్ డిఎం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, లేబర్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుడిని పూజించాలి..

# పర్యావరణాన్ని పరిరక్షించాలి

**అనంతపురం,ఆగస్టు 18 నవభూమి బ్యూరో:** వినాయక చతుర్థి సందర్భంగా మట్టి వినాయకుడిని పూజించాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన వినాయక చతుర్థి సందర్భంగా నిర్వహించిన జిల్లా పర్యావరణ అనుకూల వినాయక చవితి అవగాహన కార్యక్రమంలో భాగంగా సహజ రంగులతో చేసిన మట్టి ప్రతిమలతో పర్యావరణ అనుకూల వినాయక చవితిని జరుపుకుందాం అనే కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి విశిష్టతను కాపాడేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలన్నారు. సహజ రంగులతో చేసిన మట్టి ప్రతిమలతో పర్యావరణ అనుకూల వినాయక చవితిని జరుపుకోవాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకూడదని, వినాయక చవితి పండుగను సుస్థిరంగా మరియు పర్యావరణానికి అనుకూలంగా జరుపుకోవాలన్నారు. చెరువులు జల వనరులకు నష్టం కలిగించే వ్యర్థ పదార్థాల వినియోగం తగ్గిద్దాం లేదా పూర్తిగా




మానేయాలన్నారు. మట్టితో చేసిన ప్రతిమలను వాడాలని, విగ్రహాల తయారీకి సహజసిద్ధమైన రంగులను, ప్రకృతిలో లభ్యమయ్యే పత్తి, నారా వంటి పదార్థాలను వినియోగించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (%ూా%) విగ్రహాల వాడకం నిషేధించబడిందని, పిఓపిలో హానికరమైన రసాయనాలు నీటి కాలుష్యానికి దారితీస్తాయని మరియు నీటి వనరుల కాలుష్యాన్ని నివారించడానికి పర్యావరణ అనుకూలమైన (క్లే) గణేష్ విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలన్నారు. సుప్రీంకోర్టు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలకు అనుగుణంగా విగ్రహాల తయారీ, నిమజ్జన కార్యక్రమం జరగాలని సూచించారు. వినాయక మండపాలకు అనుమతులు జారీ చేసేటప్పుడు విగ్రహాల ఏర్పాటు సమయంలో కూడా రెవెన్యూ డిపార్ట్మెంట్, మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా పంచాయతీ డిపార్ట్మెంట్, అగ్నిమాపక శాఖ, విద్యుత్ శాఖ మరియు పోలీసు డిపార్ట్మెంట్‌లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన సవరించిన మార్గదర్శకాలను అనుసరించాలన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, మల్లికార్జునుడు, ఆనంద్, ఏపిపిసిబి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ పి.వి.కిషోర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఏపిపిసిబి సిబ్బంది మరియు ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాలు జల ద్రిగ్బంధం

**మాడుగుల ఆగస్టు 18 నవభూమి:** మండలం లోని శంకరం పంచాయతీ లోని అసంపూర్తిగా నిలిచి పోయిన గ్రామాలైన తాడి వలస , గోప్పూరు,రాయిపాలెం,రాజంపేట, వెలగల పాడు, కోత్తవలస , మామిడిపాలెం గిరిజన గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించి కోత్తవలస బ్రిడ్జి తాడివలస బ్రిడ్జి మామిడిపాలెం బ్రిడ్జి గెడ్డలపై మూడు బ్రిడ్జిలు నిర్మించాలని ఏడు గ్రామాలకు చేందిన వందలాది మంది ఆదివాసీ గిరిజనులు మహిళలు మా గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించండి అంటూ తాడివలస గెడ్డ లో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టారు.వీరికి గిరిజన సంఘం ఐదవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా కార్యదర్శి ఇరట నరసింహమూర్తి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు గిరిజన గ్రామాలు ద్రిగ్బందం ఎన్నికల ముందు ఈ గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించాలని సూమారు 10కోట్ల రూపాయలతో రోడ్లు బ్రిడ్జిలు నిర్మిస్తున్నట్లు నమ్మబలికి ఎన్నికల అయ్యి సంవత్సరం అవుతున్న కనీసం పట్టించుకోలెదన్నారు.వర్షం వస్తే గెడ్డలు దాట లేక గర్బిని స్త్రీలను బాలింత లను డోలిలు కట్టి మోసుకు వస్తున్నారని తెలిపారు పిల్లలు స్కూలుకు వెళ్ళలాన్న ముసలి వారు ఆసుపత్రికి వెల్లాలాన్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు,గోట్టివాడ నుండి కోత్తవలస వెలగలపాడు గోప్పువూరు తాడి వలస మీదుగా రాయిపాలెం రాజం పేట మీదుగా క్రిష్ణం పాలెం తారురోడ్డు వరకు రోడ్డు సౌకర్యం కల్పిస్తె వందలాది మంది గిరిజనులకు రోడ్డు సౌకర్యం కల్పించ వచ్చునని తెలిపారు,రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ ఒక్క గ్రామం ఉన్న రోడ్డు సౌకర్యం కల్పిస్తామని వాగ్దానం నెరవేర లెదన్నారు గిరిజను తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు గతసంవత్సరం,కోత్తవలస గెడ్డ దాటలెక 108 గెడ్డ దాటలేక అక్కడి అక్కడె చని పోయారని తెలిపారు తాడివలస గెడ్డ దాటలేక గర్బిని స్త్రీ గెడ్డ లోనె ప్రశవించిందని తెలిపారు, వర్షకాలం వస్తే గెడ్డలు దాటలెక రోడ్లు సౌకర్యాలు లేక 108 ,104 వంటి సౌకర్యాలు పూర్తిగా ఉండటం లేదన్నారు 79 ఎళ్ళు స్వతంత్రంలో తరాలు మారినా, తాతలు మారినా గిరిజనులు తలరాతలు మారడం లెదన్నారు, వెంటనే ఈ గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని లేకపోతే పోరాటం ఉద్రుతం చేస్తామని గిరిజనులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గిన్నెపల్లి సన్యాసమ్మ సోమల నరసింహమూర్తి సాగరి , ఈశ్వరరావు , సోలం చంద్రశేఖర్ అధిక సంఖ్యలో గిరిజనులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# తారస్థాయికి చేరిన ఆత్మకూరు మట్టి మాఫియా



**ఆత్మకూరు నవభూమి ఆగస్టు 18:**ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో మట్టి మాఫియా చివరకు పోతున్నారు. మాఫియాను అధికార పార్టీ లోని కొందరు నాయకులు , కొందరు అధికారులు వెనక ఉండి నడిపిస్తు అండదండలు అందిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.ఇంతకీ మట్టి ఇసుక తెల్ల రాయి మాఫియా ల గురించి మంత్రి ఆనం దృష్టికి వెళ్ళిందో లేదో అని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ఏడాది తిరగకముందే అనేక మాఫియాలకు తెరతీసింది.ఆత్మకూరు వేదికగా తెరలేపిందని లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నాయని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనిపై జిల్లా స్థాయి అధికారులు, మంత్రి వర్యులు దృష్టి పెట్టి మాఫియా జరగకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ ప్రజలు అంటున్నారు.అదేవిధంగా లక్షలాది టన్నుల మట్టి చెరువులు కుంటలు నుంచి అక్రమంగా తోలుకుంటున్న అక్రమార్కులు ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్నారని, అయినా అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.అక్రమాలు జరగకుండా నిరోధించాల్సిన తెలుగుదేశం పార్టీ పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తుంది. గత ఏడాదికి పైగా అనేకమంది ఎలాంటి పరిమిషన్ లేకుండా వెంచర్లు వేయడం అక్రమంగా మట్టి తోలడం పరిపాటిగా మారింది. కొందరు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు ఈ విషయంలో కీలకపాత్ర వహించారు అన్న విషయం పట్టణంలో గుసగుసలాడుతుంది.అక్రమ మట్టి తరలింపును తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు కౌన్సిలర్లు అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్లను గత రాత్రి నిలుపుదల చేయడం ఇందుకు నిదర్శనం అంటున్నారు. ఆత్మకూర్ తెలుగుదేశం పార్టీలో కొందరు ముఖ్య నాయకులు మాఫియా ఒక సహకరిస్తుండడంతో ఆత్మకూర్ టిడిపిలో మరో వర్గం నాయకులు ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా చూడాలన్న ఉద్దేశంతో అక్రమ మట్టి తరలిస్తున్న టిప్పర్లను నిలుపుదల చేశారనీ తెలుస్తోంది.అక్రమ మట్టి తరలింపులో నిజంగా లక్షలు చేతులు మారుతున్నాయా..మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆత్మకూరు నియోజకవర్గ కేంద్రంలో మట్టి మాఫియాలో వస్తున్న ఊహగానాల లో భాగంగా నిజంగా లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయా అన్నదే ప్రశ్నార్థకంగా మారింది. ఇటీవల అక్రమ లేఅవుట్ల పై మున్సిపల్ అధికారులు కొరడ జులిపిన విధంగా ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న మాఫియాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# వార్డులలో మురుగునీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలి





**బాపట్ల – నవభూమి :** బాపట్ల పురపాలక సంఘ పరిధిలో వర్షాలు, వరదల దృష్ట్యా వార్డుల లో చేపట్టవలసిన పారిశుధ్య పనులను గురించి ప్రజారోగ్య విభాగ అధికారులతో, సిబ్బందితో మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి మాట్లాడారు. వార్డులలో మురుగునీరు ఎక్కడా కూడాను నిలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఖాళీ స్థలములను గుర్తించి యజమానులకు నోటీసులు జారీ చేసి పిచ్చి మొక్కలు పెరగకుండా, నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గృహాలా, మధ్య ఖాళీ స్థలములలో నీరు నిలిచిన దృష్ట్యా దోమల లార్వా వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ ఉంచాలని, యాంటీ లార్వాల్ పిచికారి చేపట్టాలని అన్నారు. వార్డుల లో డ్రైనేజీ పూడికలు వేగవంతం చేయాలని ఆదేశించారు. వార్డులలో ప్రతిరోజు ఫాగింగ్ చేపట్టాలన్నారు. మున్సిపల్ కమిషనరు ఆదేశాలను అనుసరించి సోమవారం విజయలక్ష్మి పురం, పెయింటర్స్ కాలనీ,వివేకానంద కాలనీ గృహాలా చుట్టుపక్కల ఖాళీ స్థలముల లో నిలిచిన నీటి లో దోమల లార్వా వృద్ధి చెందకుండా వివేకానంద కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రం డాక్టర్.త్రివేణి, శానిటరీ ఇన్స్పెక్టర్ సి.హెచ్.కరుణా ఆధ్వర్యంలో ఆయిల్ బాల్స్ , యాంటీ లార్వాల్ పిచికారి చేయడం జరిగినది.అనంతరం ఇంజనీరింగ్ విభాగ సిబ్బందితో మాట్లాడారు. పట్టణమునకు సరఫరా అయ్యే త్రాగునీటికి క్లోరిన్ పరీక్షలను తప్పక నిర్వహించాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరా చేయాలన్నారు. పైపులైను లీకేజీలను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన సరి చేయాలన్నారు. ప్రమాదకర సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని అన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**బాపట్ల – నవభూమి :** కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో మల్లెలవారిపాలెం కి చెందిన దాసరి వెంకయమ్మ మరణించారు. పేరలి నరసయ్య ,తిమ్మరాజు కృష్ణమూర్తి మెమోరియల్ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ డా. పేరలి బాలకృష్ణ మూర్తి సహాయ సహకారంతో గొర్రుముచ్చు మీరయ్య చేతుల మీదుగా మట్టి ఖర్చుల నిమిత్తం వెంకయమ్మ కుటుంబ సభ్యులకు 5000 అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవరంపాటి రాజా ,గేరా ఏసుబాబు,మేకల బెంజిమెన్,అశోక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



నవభూమి
www.navabhoomi.in
8 | విజయవాడ
బుధవారం
19 , జూలై,2025

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 375వ జయంతి వేడుకలు



**బాపట్ల - నవభూమి :** బాపట్ల జిల్లా బాపట్ల పట్టణం చీల్ రోడ్డులో జై గౌడ్ ఉద్యమం బాపట్ల జిల్లా కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 375వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన ::- జై గౌడ్ ఉద్యమం నాయకులు, బహుజన నాయకులు బాపట్ల నియోజకవర్గం బాపట్ల పట్టణం జిల్లా కార్యాలయంలో జై గౌడ్ ఉద్యమ రాష్ట్ర అధికార ప్రతినిధి బడుగు బలహీన వర్గాల జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ ఆధ్వర్యంలో పాపన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జై గౌడ్ ఉద్యమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు చిట్టిబొమ్మ కిషోర్ గౌడ్ హాజరయ్యారు రాష్ట్ర అధ్యక్షులు చిట్టిబొమ్మ కిషోర్ గౌడ్ మాట్లాడుతూ జై గౌడ్ ఉద్యమం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో 18 సంవత్సరాలుగా జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షులు డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్ అధ్యక్షతన వివిధ రాష్ట్రాల నుంచి గౌడ కులస్తులు, యువత, వివిధ పార్టీల గౌడ ప్రముఖులు, జై గౌడ్ ఉద్యమం అన్ని విభాగాల నాయకులు కలిసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షులు డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్ ఆధ్వర్యంలో 15 సంవత్సరాలు నిరంతరంగా జరిగిన తరువాత అప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిందని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో జై గౌడ్ ఉద్యమం నాయకులు వీరమల్లు కార్తీక్ గౌడ్ ఉప్పాల కృష్ణమూర్తి గౌడ్, మోర్ల సముద్రాలు గౌడ్, బహుజన సామాజిక పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరావు , బహుజన నాయకులు మన్యం నతానీలు , లీలా తదితరులు పాల్గొన్నారు..

# చిరంజీవి జన్మదిన సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం

**జనసేన నాయకులు విన్నకోట సురేష్**






**బాపట్ల - నవభూమి :** మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. రేపటి పౌరులకు బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం. చెయ్యి చెయ్యి కలుపుదాం ప్రతి ఒక్కరు మొక్కలు నాటుదాం. మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలు లో భాగంగా బాపట్ల పట్టణ ఏరియా హాస్పిటల్ లో అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్, హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ సిద్ధార్థ్, మెడికల్ ఆఫీసర్ ఆర్ ఎం ఓ డాక్టర్ సుజాత లక్ష్మి.. చిరంజీవి అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు... మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజు బాపట్ల ఏరియా హాస్పిటల్ లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించామని ఆగస్టు 22 వరకు ఏదో ఒక ప్రాంతంలో మొక్కలు నాటుతామని తెలిపారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు విన్నకోట సురేష్ మాట్లాడుతూబీ మానవసేవే మాధవసేవ అని నమ్మిన మెగాస్టార్ చిరంజీవి జన్మదినం పురస్కరించుకొని బాపట్ల ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజల హృదయాలలో నిలిచిన వ్యక్తి ప్రజల కోసం బ్లడ్ బ్యాంక్ ఐ బ్యాంక్, స్థాపించి ఎంతో మందికి రక్తదానం నేత్రదానం, రెండు తెలుగు రాష్ట్రాలు కు విపత్తుల సమయంలో చేయూతను మెగా ఫ్యామిలీ అందిస్తుందని అనేక సేవా కార్యక్రమాలకు మారుపేరుగా మెగా ఫ్యామిలీ నిలిచిందని, ఆయన సేవలను కొనియాడారు. మెగాస్టార్ జన్మదినం సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తామని ఆయన తెలిపారు... ఈ కార్యక్రమంలో బాపట్ల ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ సిద్ధార్థ్, మెడికల్ ఆఫీసర్ ఆర్ ఎం ఓ డాక్టర్ సుజాత లక్ష్మి.. సానిటేషన్ సూపర్వైజర్ రాజశేఖర్ రావు, విష్ణు మొలకల చంద్రమోహన్, చిరంజీవి యువత జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రసాయన ఎరువులు వద్దు సేంద్రియ ఎరువులు ముద్దు



**మద్రిపాడు నవభూమి న్యూస్:** మండల కేంద్రమైన మద్రిపాడు రక్షక నిలయంలో పండించిన కూరగాయలు ఏ ఎస్ ఐ నజీర్,యూనిట్ ఇంచార్జ్ బాలకిషోర్, ఖాదర్వార్ ఎస్సిఆర్పి నవ్య, ఆధ్వర్యంలో తోటకూర పాలకూర, గోగాకు, చిక్కుడుకాయలు అమ్మడం జరిగింది ఈ సందర్భంగా, ఏఎస్ఐ నజీర్ మాట్లాడుతూ పకృతి వ్యవసాయంలో పండించిన కూరగాయలు తినడం మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు ఈ రోజుల్లో విపరీతమైన రసాయ ఎరువులు తో పండించిన పంటలు తిని మన ఆరోగ్యాన్ని అనారోగ్యం బారిన పడుతున్నాం దీన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఒక సుదీర్ఘ ఆలోచనతో సేంద్రీయ వ్యవసాయంతో పంటలు పండించి తినడం వల్ల మన ఆరోగ్యం కొంతమేరైనా కాపాడుకోవచ్చని కనుక ప్రతి ఒక్క రైతు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు అంతేకాకుండా మీరు కూడా ప్రతి ఒక్కరు మీ ఇల్లు ఆవరణంలో కాళీ ప్రదేశం ఉంటే కూరగాయ విత్తనాలు గోగాకు, తోటకూర పాలకూర పెంచుకుంటే మంచి ఆహారాన్ని పొందచ్చని డబ్బులు ఆదా చేయొచ్చని అలాగే ప్రతి సోమవారం పకృతి వ్యవసాయంతో పండించిన కూరగాయలు మన ప్రభుత్వ కార్యాలయంలో పకృతి వ్యవసాయ సిబ్బందిలు కూరగాయలు తీసుకొని వస్తారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అలాగే గత సోమవారం కొన్ని కూరగాయలు మేము తీసుకెళ్లడం జరిగింది దుకాణంలో కూరగాయలకి పకృతి వ్యవసాయం పండించిన కూరగాయలకి తేడా ఉందని రుచికరంగా ఉందని ఈ విధంగా మనం ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పకృతి వ్యవసాయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపి




**జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(18)** ఎన్నికల కమిషన్ తీరును నిరసిస్తూ ఢిల్లీలో ప్రతిపక్ష పార్టీల ఎంపీలతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య నిరసన కార్యక్రమంలోపాల్గొన్నారు.బీహార్లో ఓటర్ల జాబితా విస్తృత సవరణ పేరుతో భారీగా ఓట్లను తొలగిస్తున్నారని దేశవ్యాప్తంగా ఓట్లచోరీజరుగుతోందనిఆరోపిస్తూసోమవారం పార్లమెంట్ భవనం వద్ద నిరసన చేపట్టడ%శీ% జరిగిందనీ వరంగల్ ఎంపి తెలిపారు.ఓట్ల దొంగతనం ఆపేయాలంటూ ప్లే కార్డులు ప్రదర్శిస్తూ ఎంపీ డా. కడియం కావ్య నినదించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తమది రాజకీయ పోరు కాదని రాజ్యాంగాన్ని కాపాడేందుకు చేస్తున్న యుద్ధమన్నారు. దేశంలో ఓట్లను కొల్లగొట్టి బీజేపీకి అనుకూలంగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తున్న తీరుపై పోరాడు తున్నామని చెప్పారు.స్వచ్ఛమైన నిజమైన ఓటర్ల జాబితా కావాలని డిమాండ్ చేశారు. ఒకే వ్యక్తికి ఒకే ఓటు ఉండాలన్న దానిపై పోరాడు తున్నామని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ వాస్తవాలను దేశ ప్రజలకు తెలియజేశారని పేర్కొన్నారు. ఓట్ల దొంగతనం ఆగే వరకు నిరసన కొనసాగుతుందని ఎంపీ డా.కడియం. కావ్య స్పష్టం చేశారు.

# ఏలూరులో చిరంజీవి పుట్టినరోజు వారోత్సవాలు 3వ రోజు

◆ **మెగాస్టార్ చిరంజీవి ఎందరికో స్ఫూర్తి ప్రదాత - రెడ్డి అప్పల నాయుడు**



**దెందులూరు ఆగస్టు 17 నవభూమి:** పద్మభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలు ఏలూరు చిరంజీవి యువత ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి.. సేవా స్ఫూర్తిని ప్రేరణగా తీసుకున్న చిరంజీవి యువత, మెగా అభిమానులు వారం రోజులపాటు వేరువేరు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. ఈ క్రమంలోనే ఆదివారం 46వ డివిజన్ ఆదివారం లో ఏలూరు చిరంజీవి యువత అధ్యక్షులు శానం శ్రీరామకృష్ణమూర్తి పర్యవేక్షణలో మెగా రక్తదాన శిబిరం మరియు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.. సుమారు 50 మందికి పైగా మెగా అభిమానులు రక్తదానం చేశారు.. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ మెగాస్టార్ సేవా గుణాన్ని స్ఫూర్తిగా తీసుకుని అభిమానులు చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శనీయమని అన్నారు.. ఈరోజు ఉచిత మెడికల్ క్యాంపు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన చిరంజీవి యువతను ప్రత్యేకంగా అభినందించారు.. చిరంజీవి గారికి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఆగస్టు 22 వరకు ప్రతిరోజు ఒక వినూత్నమైన సేవా కార్యక్రమాన్ని చేపట్టాలన్న ఆలోచనతో అభిమానులు ముందుకు రావడం సమాజానికి ఆదర్శం అని అన్నారు.. సేవా కార్యక్రమాల్లో ఎప్పుడు ముందుంటారు మెగా అభిమానులు.. సినీ రంగంలో మొదట సేవా భావాన్ని నాటిన వ్యక్తి చిరంజీవి.. ఆయనను ఆదర్శంగా తీసుకొని అభిమానులు ఈ మార్గంలో ముందుకు వెళ్తుండటం శుభ పరిణామం అని అన్నారు.. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని అభిమానులు వెల్లడించారు.. కార్యక్రమంలో చిరంజీవి యువత అధ్యక్షులు శానం శ్రీరామకృష్ణమూర్తి, పి.జగన్, సురేష్ మాస్టర్, ఈ.పవన్, దేవరపల్లి పెదబాబు, కట్టా ఆది, నరేష్, పండు నాయుడు, తుంపాల ఫణి, కోమాకుల శ్రీను, కరణం లోకేష్, లొట్టు రమేష్, రామ్ లక్ష్మణ్, డి.రాజు, శానం ఉదయ్ సాయి, దేవా బత్తుల అరవింద్, రోహిత్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.. ఏలూరులో మెగా అభిమానులు చేపడుతున్న సేవా కార్యక్రమాలు విశేషంగా చర్చనీయాంశమయ్యాయి..

# ఎన్.హెచ్ 544డి పనులను వేగవంతంగా చేపట్టాలి



**అనంతపురం, ఆగస్టు 18 :** జిల్లాలో ఎన్.హెచ్ 544డి పనులను వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్.హెచ్ 544డి పనులు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్.హెచ్ 544డి పనులను ప్రాధాన్యతగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సూచించారని, అందుకనుగుణంగా పనులను వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో అనంతపురం రూరల్ లోని సోములదొడ్డి నుంచి ముచ్చుకోట గ్రామం వరకు 37 కిలోమీటర్లు, ముచ్చుకోట గ్రామం నుంచి బుగ్గ గ్రామం వరకు 32 కిలోమీటర్లు ఎన్.హెచ్ 544డి పనులను చేపట్టడం జరుగుతోందన్నారు. సోములదొడ్డి నుంచి ముచ్చుకోట వరకు, ముచ్చుకోట నుంచి బుగ్గ వరకు పెండింగ్ ఉన్న భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. భూసేకరణలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, ఇందులో అలసత్వం ఉండరాదని, సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. క్షేత్రస్థాయిలో ఆయా గ్రామాలను తాము తనిఖీ చేస్తామని, అక్కడ నెలకొన్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు చేయపడతామన్నారు. భూసేకరణకు సంబంధించి వారానికి ఒకసారి సమీక్ష నిర్వహిస్తామని, వేగవంతంగా ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడు, ఎన్.హెచ్ పిడి తరుణ్ కుమార్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, డిటి శ్రీనివాస్, ఏపిఐఐసి మేనేజర్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా మండలాల తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ..ఆహా హోటల్‌ని ఆదరించాలి





నెల్లూరు,ఆగస్టు 16,(నవభూమి):: నెల్లూరు నగరంలోని అయ్యప్ప గుడి సెంటర్ దగ్గర జ్యోతి నగర్ ఆరో వీధి మెయిన్ రోడ్డులో నూతన ఆహా హోటల్ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొని.. కార్పొరేటర్లు బద్దెపూడి నరసింహాగిరి,బూడిద పురుషోత్తం,నూరు బాషా సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు కే బాబర్ జాన్,ప్రధాన కార్యదర్శి ఖజా మస్తాన్, ఉపాధ్యక్షులు ఖజా రంతుల్లా,ఆహా హోటల్ అధినేతలు షేక్ నాగూర్ భాష,నౌషాద్, బంధుమిత్రులతో కలిసి అట్టహాసంగా ఆహా హోటల్ ని ప్రారంభించారు. ఆహా హోటల్ ప్రారంభానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి శాలువాలతో సత్కరించి.. పుష్పగుచ్చం అందజేసి.. ఆహా హోటల్ అధినేత షేక్ నాగూర్ భాష ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆహా హోటల్ అధినేత షేక్ నాగూర్ భాష మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని అయ్యప్ప గుడి సెంటర్ దగ్గర జ్యోతి నగర్ ఆరో వీధి మెయిన్ రోడ్డులో నూతన ఆహా బిరియాని పాయింట్ ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ ఆహా బిరియాని పాయింట్ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఆహా హోటల్లో కస్టమర్లు రుచులు నచ్చే విధంగా నాటుకోడి పులుసు,పాయ అందుబాటులో ఉంటుందని.. అలాగే ఉదయం సమయంలో దోస,వడ,చపాతి,పరోటా ఉంటుందని,మధ్యాహ్నం సమయంలో రాగి సంగటి, బిరియాని,చాపల పులుసు, మటన్ కర్రీ,తలకాయ కూర, మటన్ లివర్ ప్రతిరోజు కస్టమర్లకు అందుబాటులో ఉంటుందన్నారు. ప్రజలందరూ ఆహా బిరియాని పాయింట్ ని సందర్శించి.. ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు,ఆహా హోటల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులందరూ సుఖ సంతోషాలతో జీవించాలి







**నెల్లూరు,ఆగస్టు 18, (నవభూమి)::** నవమాజంలో విభేదాలు లేకుండా ఒకరికొకరు సంతోషాలను పంచు కుంటూ... కుటుంబ సభ్యులందరూ సుఖ సంతోషాలతో జీవించాలని మహా సహస్రవధాని,పద్మశ్రీ డాక్టర్ గరికిపాటి నరసింహారావు ఆకాంక్షించారు. లయన్స్ ఇంటర్నేషనల్ నెల్లూరు పినాకిని లయన్స్ క్లబ్ ఆగస్ట్ నెల సర్వసభ్య సమావేశంలో భాగంగా లయన్స్ ఇంటర్నేషనల్ నెల్లూరు పినాకిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని ముత్తుకూరు రోడ్ లో ఉన్న పిఎస్ ఆర్ కళ్యాణ మండపంలో ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రవచన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహా సహస్రవధాని,పద్మశ్రీ డాక్టర్ గరికిపాటి నరసింహారావు పాల్గొని.. భార్యాభర్తలు సమాజంలో ఏ విధంగా మెలగాలి.. తల్లిదండ్రులను ఏ విధంగా చూసుకోవాలి.. పలు విషయాలపై క్లుప్తంగా పలు సూచనలు,సలహాలు విలువైన సందేశాన్ని అందజేశారు. అనంతరం పి ఎస్ ఆర్ కళ్యాణ మండపం వేదికలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బరువు కాటపై మహా సహస్రవధాని,పద్మశ్రీ డాక్టర్ గరికిపాటి నరసింహారావు కూర్చుని పెట్టి.. మరోపక్క ఆయన బరువుకు తగ్గ దుప్పట్లను పెట్టి.. ఆ దుప్పట్లను పేదలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ ఇంటర్నేషనల్ నెల్లూరు పినాకిని లయన్స్ క్లబ్ కార్యక్రమ చైర్మన్ పి సీతారామారావు మాట్లాడుతూ లయన్స్ ఇంటర్నేషనల్ నెల్లూరు పినాకిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రవచన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహా సహస్రవధాని,పద్మశ్రీ డాక్టర్ గరికిపాటి నరసింహారావు పాల్గొని.. ఆయన విలువైన పలు సందేశాలను ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రవచన కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ నెల్లూరు పినాకిని లయన్స్ క్లబ్ కో చైర్మన్లు టీవీ కిషోర్ కుమార్,కె రమేష్ బాబు,ఎస్ సుధీర్,కార్యనిర్వాహకులు అయిత భాస్కర్, తాటిపర్తి విశ్వనాథ్,పాటూరు అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులందరూ..భారత్ పెట్రోలియం ఫిల్లింగ్ స్టేషన్ ని ఆదరించాలి

**నెల్లూరు,ఆగస్టు 18,(నవభూమి)::** నెల్లూరు నగరంలోని హైవే నుంచి అయ్యప్ప గుడి సెంటర్ కు వెళ్లే రహదారిలో నూతన భారత్ పెట్రోలియం ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభానికి భారత్ పెట్రోలియం ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులు సుజయ్ పాల్గొని.. కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి అట్ట హాసంగా భారత్ పెట్రోలియం ఫిల్లింగ్ స్టేషన్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భారత్ పెట్రోలియం ఫిల్లింగ్ స్టేషన్ నిర్వహకులు సుజయ్ మాట్లాడుతూ హైవే నుంచి నెల్లూరు నగరానికి వచ్చే రహదారిలో నూతన భారత్ పెట్రోలియం ఫిల్లింగ్ స్టేషన్ ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ ఫీలింగ్ స్టేషన్లో నాణ్యమైన డీజిల్,పెట్రోల్ వాహనదారులకు అందిస్తున్నామన్నారు. డీజిల్, పెట్రోల్ పట్టుకున్న ప్రతి వాహనదారుడికి వాహన టైర్లకు సంబంధించి నైట్రోజన్,గాలి ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని వాహనదారులందరూ వినియోగించుకొని.. వాహనదారులు అందరూ భారత్ పెట్రోలియం ఫిల్లింగ్ స్టేషన్ ని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారత్ పెట్రోలియం ఫిల్లింగ్ స్టేషన్ సిబ్బంది,పాల్గొన్నారు.



# రైతులలకు ఎరువుల కొరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలి



**బాపట్ల - నవభూమి :** రైతులకు ఎరువుల కొరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం, స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో అన్ని మండల తహసిల్దార్లు , ఎంఏఓలు,ఏ డి ఏ లతో, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో యూరియా సమస్యలపై ఆయన రైతులను ఆరా తీశారు. ఒక ఎకరానికి డిఏపి, యూరియా ఎంత మోతాదులో అవసరమవుతుందో తగు వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. షాపులలో డిఏపి, యూరియా తగినంత అందుబాటులో లేదని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. డి ఏ పి,యూరియా సరఫరా పై ఆయన మార్క్ఫెడ్ అధికారులను, వ్యవసాయ అధికారులను ప్రశ్నించారు. జిల్లాలో డీఏపీ, యూరియా తగినంత అందుబాటులో ఉందని, డి ఏ పి, యూరియా కొరత ఏర్పడుతుందనే ఉద్దేశ్యంతో రైతులు ముందుగానే అధిక మొత్తంలో వాటిని కొనుగోలు చేసి నిల్వ చేస్తున్నారని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. డిఏపి, యూరియా నిల్వలపై ఆయన అధికారులను ఆరా తీశారు. జిల్లాలో డిఏపి, యూరియా తగినంత అందుబాటులో ఉందని, ఎవరు ఆదుర్తపడాల్సిన పనిలేదని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఏ షాపు వారైనా ఎరువులను అధిక ధరలతో అమ్మిన వారిపై ఫిర్యాదు చేయాలని ఆయన రైతులకు తెలిపారు. యూరియాను అన్ని సొసైటీలకు వెంటనే అందజేయాలని జిల్లా కలెక్టర్ డి ఎం మార్క్ఫెడ్ కు సూచించారు. బుధవారం నుండి అన్ని రైతు సహాయ కేంద్రాలలో యూరియా పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు. గ్రామాలలో విలేజ్ అసిస్టెంట్లు ఇంటింటికి వెళ్లి డిఏపి, యూరియా తగినంత ఉందని, వాటిని ముందస్తుగా నిల్వ చేసుకోవాల్సిన అవసరం లేదని, డి ఏ పి వాడకం వలన భూములలో పాస్పేట్ ఎక్కువగా ఉందని, డి ఏ పి కి బదులుగా 20-20 వాడుకోవచ్చని రైతులకు తెలియజేసి అవగాహన కల్పించాలన్నారు. రైతు సహాయ కేంద్రాల నుండి ఎరువులు పంపిణీకి మ్యాపింగ్ పూర్తి చేసి వెంటనే పంపిణీ చేయాలన్నారు. పిఎసిఎస్ లకు ఈ క్రాప్ రైతుల వివరాలను అందజేయాలన్నారు. వరద ప్రాంతాల్లోని రైతులకు యూరియా అవసరం ఎక్కువగా ఉంటుందని, వారికి ఎక్కువ యూరియాను సప్లై చేయాలని ఆయన అధికారులు సూచించారు. ఏ ప్రాంతంలోనైనా ఎరువుల ధరలను అధికంగా అమ్మిన, వాటితో పాటు వేరే ఎరువులు కొనాలని ఒత్తిడి చేసిన సంబంధిత షాపు యజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలో కూడా బర్లీ పొగాకు సాగును నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడమైనదని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. రైతులు బర్లీ పొగాకును అధిక సంఖ్యలో సాగు చేయడం వలన ఆ పొగాకును కొనేవారు లేక చాలా ఇబ్బందులకు గురయ్యారని ఆయన తెలిపారు. బర్లీ పొగాకుకు మార్కెట్లో డిమాండ్ లేదని ఆయన అన్నారు. కొన్ని కంపెనీల దళారులు రైతులను తెలుపు, నలుపు బర్లీ పొగాకు సాగుకు ప్రోత్సహిస్తున్నారని ఆయన అన్నారు. కంపెనీలు రైతులను మభ్యపెట్టే చర్యలను అణచివేయాలని ఆయన అధికారులకు సూచించారు. గ్రామాలలో, మండలాల్లో తహసీల్దారులు, ఎంఏవోలు, ఏ డి ఏ లు ప్రైవేట్ కంపెనీ వాళ్ళు రైతులతో అగ్రిమెంట్లు, పొగాకు విత్తనాల పంపిణీ, నర్సరీలలో పొగాకు నార్ల పెంపకం, నాట్లు వేయడం మొదలగు చర్యల వివరాలను సేకరించి వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఏ గ్రామంలోనైనా, మండలంలోనైనా పొగాకు సాగు చేసినట్లు తెలిసిన యెడల సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. పొగాకు సాగుపై గ్రామాలలో విఏవోలు బీటా టామ్ టామ్ ల ద్వారా, సోషల్ మీడియా ద్వారా, పత్రికల ద్వారా మరియు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి రైతులకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. జిల్లాలో రాబోవు మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసిల్దార్లు లోతట్టు ప్రాంతాలపై దృష్టి పెట్టి తగు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. కృష్ణా నది పరివాహక ప్రాంతంలో ఉన్న మండల రెవెన్యూ అధికారులు ప్రజల సంరక్షణ కొరకు పోలీసు, రెవెన్యూ సిబ్బందితో వాచ్ గార్డులను ఏర్పాటు చేయాలన్నారు. అధిక వర్షాలు వచ్చినప్పుడు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, వరద ముంపు ప్రాంత ప్రజలను సురక్షితమైన ప్రాంతాలకు తరలించాలని అందుకు సంబంధించి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. అధికారులు ఎవరూ సెలవుపై వెళ్లే పరిస్థితి లేదన్నారు. విపత్తుల సమయంలో అధికారులు ఎంతో బాధ్యతతో వ్యవహరించాలన్నారు. లోతట్టు ప్రాంతాలలో ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రదేశాలలో ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదవశాత్తు ఏమైనా ప్రమాదాలు, మరణాలు సంభవించినప్పుడు అధికారులు వెంటనే స్పందించి, పోలీసు వారిచే ఎఫ్ఐఆర్ నమోదు చేయించి, మృతదేహాలకు పోస్టుమార్టం తదితర కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదిక పూర్తి చేసి సంబంధికులకు అందజేయాలని ఆయన అధికారులకు పలు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్యాంసన్, డిఎం మార్క్ఫెడ్ కరుణశ్రీ,, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, డిప్యూటీ కలెక్టర్ లవన్న, రైతు సంఘ సభ్యులు, నీటి సంఘ సభ్యులు, పిఎసిఎస్ లు,వీక్షణ సమావేశం ద్వారా చీరాల రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్, మండలతహసిల్దార్లు, ఎం ఏ ఓ లు, ఏ డి ఏ లు పాల్గొన్నారు.